16. తక్కెళ్లపాడు:— (తాళ్లూరు సమితి, L- R. 56, 60) నాయుఁడు ప్రభుత్వమునకు వచ్చి ఆనందనామ సం.లో (1794) దీనికిఁ దూర్పుభాగ మునఁ బూర్వీకమైన శివాలయమును జీర్ణోద్ధారము చేయించి శ్రీ విశ్వేశ్వర స్వామి లింగమూర్తిని ప్రతిష్ఠించి పూజించుటకు వెలనాటి బ్రాహ్మ ణుఁడు మోటుపల్లి అమ్మయ్యను నిర్ణయించి నిత్య నైవేద్య దీపారాధ లకు – కు ౦౹౦ (½కుచ్చెలు) భూమి నీనా మిప్పించిరి.

17. బొల్లవరము:— (L. R. 56, 60). తాళ్లూరు సమితి – పూర్వము శ్రీ యాంజనేయ ప్రతిష్ఠ చేయ ఖిలముగాఁగా నాయుఁడు పునఃప్రతిష్ఠ చేసెనని మాడల కృష్ణమాచార్యులను వైఖానసు నర్చకునిగా నుంచిరని నిత్య నైవేద్యాదులకు భూమి నిచ్చెనని యున్నది. ఈ యాలయమును ముందుగాఁ గట్టించినది వాసిరెడ్డి పద్మనాభముగారని దీని కితఁడు 1/4 కుచ్చెలు మాన్య మిచ్చెనని (L. R. 60) సంపుటమువలనఁ దెలి యును. నాయఁ డెంత యిచ్చినది లేదు.

18. హొణుకుపాడు:— ఈగ్రామ కైఫీయతు(L. R. 56, 60) లను వలన నిట్లు తెలియుచున్నది. తూర్పున నాంజనేయ ప్రతిష్ఠ పాపరాజు చేసె నని పెరుంబుదూరి కేశవాచార్యుల నర్చకులుగాఁ జేసిరని వీరు కొండిన పాంచరాత్రులని నైవేద్యాదులకు నాయుఁడిప్పించిన యీనాము 1/2 కు. నిత్య దీపారాధనలు, సేవలు గ్రామస్థులచే జరిపించుచున్నారు.

19. కూచిపూడి:— (L. R. 5) నాయుఁడుగారు ఫజలీ 1225 (1815) వఱకుఁ బ్రభుత్వము చేసెను. రామలింగస్వామి కొక కుచ్చెలు, గోపాల స్వామి కొక కుచ్చెలు వెరసి 2 కుచ్చెళ్ల యీనాము 'సర్వదుంబాలాగా' నిచ్చిరి. పసుమర్తి వెంకయ్య రామలింగస్వామికి, వేదాంతము మంగా చార్యులు గోపాలస్వామి కర్చకులుగా నుండిరి.

20. యడవూరు:— (L. R. 5) నాయుఁడుగారు వచ్చి శివాలయ జీర్ణో ద్ధారణము కూచిపూడి లక్ష్మీనారాయణచే జేయించెనని యున్నది. ఈ దేవునికి నిత్య నైవేద్య దీపారాధనలకు వేంకటాద్రి నాయుఁడుగారు 6 కుచ్చెళ్ల మాన్యమిచ్చిరి. తదారభ్య జరుగుచున్నది.